అమ్మా, బైలెల్లినాదో..

- వైభవంగా బోనాల జాతర
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజాప్రతినిధులు
- అలరించిన పోతరాజుల నృత్యాలు

నగరంలో ఆదివారం ఆషాఢ బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే మహిళలు, యువతులు, చిన్నారులు ఆలయాలకు పోటెత్తారు. శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్ల మధ్య భక్తిశ్రద్ధలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు ఆలయాలకు రావడంతో సందడి వాతావరణం నెలకొంది. పలు చోట్ల నిర్వహించిన తొట్టెల ఊరేగింపులతో ఆయా కాలనీలు భక్తులతో రద్దీగా మారాయి.


అమీర్‌పేట కనకదుర్గా ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


ఎన్‌బీటీ నగర్ నల్లపోచమ్మ ఆలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


బోనంతో మహిళ


గాయత్రీ హిల్స్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ నాయకులు


మహాకాళి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్


నల్లపోచమ్మ ఆలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, పక్కన కార్పొరేటర్ బాబా


ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


బోరబండలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


ఖైరతాబాద్ మహాకాళి ఆలయంలో..


ఆలయ గోశాలలో ఎంపీ డీకే అరుణ


వెంకటేశ్వరనగర్‌లో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి


బేగంపేటలో బోనంతో మహిళ


ప్రకాష్‌నగర్ ఆలయంలో కాంగ్రెస్ నేత కోట నీలిమ


మధురానగర్ కాలనీలో తొట్టెల ఊరేగింపు


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో భక్తుల రద్దీ


ఫిలింనగర్ బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ నేత పల్లపు గోవర్ధన్


బోనంతో వెళ్తున్న కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్


వెంగళరావు నగర్‌లో పోతరాజుల నృత్యాలు


ఎర్రగడ్డలో డ్యాన్స్ చేస్తున్న కాంగ్రెస్ నేత దూడల రవి గౌడ్, నాయకులు

జైపాల్‌రెడ్డి సేవలు మరువలేనివి

బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు


జైపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వకుళాభరణం

పంజాగుట్ట, జూలై 28(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల ఏర్పాటులో బీసీ రిజర్వేషన్లను అమలులోకి తెచ్చిన ఘనత కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత ఎస్.జైపాల్‌రెడ్డికే దక్కుతుందని బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్ వద్దనున్న ఆయన స్మారకం వద్ద పూల మాలలతో నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయన సేవలను మువలేమన్నారు. వీపీ సింగ్ ప్రభుత్వం 27 శాతం బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పుడు, దానికి నాటి కేంద్ర పౌర సంబంధాల శాఖ మంత్రిగా జైపాల్‌రెడ్డి మద్దతుగా నిలిచిన తీరు బీసీల హృదయాలలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. సమాజంలోని మెజారిటీ బీసీ వర్గాలకు అన్ని రంగాలలో సరైన వాటా లభించినప్పుడే దేశం వేగంగా ప్రగతిని సాధిస్తుందని ఆయన ఎప్పుడూ చెబుతుండేవారని పేర్కొన్నారు.

చిరు వ్యాపారుల ఉపాధిని కాపాడాలి


ఎమ్మెల్సీ బేగ్‌తో మాట్లాడుతున్న ఎంఐఎం నేతలు

ఎర్రగడ్డ, జూలై 28 (ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారులు ఎర్రగడ్డ ప్రధాన రహదారిలో ఏళ్లుగా ఉపాధి పొందుతున్నారని, వారి ఉపాధి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్‌ను ఆ పార్టీ జూబ్లీహిల్స్ ఇన్చార్జి అన్వర్ సాదత్, నాయకులు మహమ్మద్ అజర్ కోరారు. ఆదివారం పాతబస్తీలోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి గత రెండు, మూడు రోజులుగా ఎర్రగడ్డ ఇండియన్ పెట్రోల్ పంపు ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారుల షెడ్లను తొలగిస్తున్నారని దీనివల్ల వారు ఉపాధి కోల్పోతారని అన్నారు. ఎంతోకాలంగా వీటితోనే ఉపాధి పొందుతున్న వారు రోడ్డున పడతారన్నారు. అధికారులతో మాట్లాడి వారికి షెడ్లను తిరిగి ఏర్పాటు చేసేలా కృషి చేయాలని వారు కోరారు. అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ వారికి హామీ ఇచ్చారు.

బీసీలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలి

కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాల్సిందే ● రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచందర్ రావు


సమావేశంలో పూర్ణచందర్‌రావు, సూర్యారావు, శ్రీనివాస్, ఆమంచి తదితరులు

పంజాగుట్ట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన చేసి బీసీల లెక్కలు తేల్చితేనే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపీ బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) సమన్వయకర్త డాక్టర్ జే.పూర్ణచందర్‌రావు అన్నారు. బీసీ సమాజ్, బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓర్సు కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రావు మాట్లాడుతూ బీసీలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని, అందరూ ఐకమత్యంతో జేఏసీగా ఏర్పడి ముందుకు వెళితేనే సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి సిఫారసులు చేయాలంటే జనాభా లెక్కలు కావాల్సిందేనన్నారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆదివారం జరిగే బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూనే ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో కూడా సమ్మేళనాలు నిర్వహించి బీసీలలో చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్, ఆమంచి రాజలింగం, వినోద, పాతకోటి ఉమ, మహేందర్, శివన్న ముదిరాజ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బర్కత్‌పుర, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కులగణన చేపట్టి, పూర్తి చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాలు, 22 బీసీ కుల ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 20శాతానికి కుదించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి న్యాయపరమైన అడ్డంకులు ఏమీ లేవన్నారు. కులగణన చేపట్టకుండా, రిజర్వేషన్ల శాతాన్ని పెంచకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీనిని తీవ్రంగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, సి. రాజేందర్, జిల్లపల్లి అంజి, బిల్లా దీపిక, పగిళ్ల సతీష్, మోది రాందేవ్, మట్టా జయంతిగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన డీజీపీ డాక్టర్ జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వెంగళరావు నగర్ వలంద విద్యా సంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస్ రాజా, డైరెక్టర్లు మంతెన సూర్యనారాయణ కశ్యప్ వర్మ, విజయ్ బంగార్ రాజు
- పంజాగుట్ట, జూలై28(ఆంధ్రజ్యోతి).

శాకంబరిగా వాసవీ మాత


వాసవీ మాతకు పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

ఖైరతాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా ఆర్యవైశ్యులు వాసవీ మాతను శాకంబరిగా అలంకరించి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న వాసవీమాత ఆలయంలో అమ్మవారికి అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలతో అందంగా అలంకరించారు. వైశ్య ముత్తైదువుతో లలితా సహస్ర నామ పారాయణం, వాసవీ మాత అష్టోత్తర శత నామావళి, కుంకుమపూజ, లలితా చాలీసాతో పాటు పలు రకాల భక్తి గీతాలను ఆలపించి స్తుతించారు. అనంతరం శాకంబరి అలంకరణకు వినియోగించిన కూరగాయలు, ఆకుకూరలతో తయారు చేసిన అన్న ప్రసాదాలను పంపిణీ చేసినట్లు ఖైరతాబాద్ ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి ప్రవీణ్ తెలిపారు.



గాంధీనగర్‌వాసులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

గాంధీనగర్ కమ్యూనిటీహాలు ప్రారంభం

పద్మారావునగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలును నిర్మించామని, వాటిని స్థానికులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో 40లక్షల వ్యయంతో రెండు అంతస్తులతో నిర్మించిన కమ్యూనిటీ హాలు భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాలనీ, బస్తీ ప్రజలు తమ కార్యక్రమాలను నిర్వహించుకోవటానికి దీనిని నిర్మించామని, నియోజకవర్గ పరిధిలోని అనేక ప్రాంతాలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మించామని తెలియజేశారు. తాను ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాలనీలలో, బస్తీలలో పర్యటించిన సందర్భంలో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను అనేకం సత్వరం పరిష్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గాంధీనగర్‌లో పర్యటించిన సమయంలో స్థానికులు కమ్యూనిటీహాలు కావాలని అడగడంతో నిర్మించినట్లు వివరించారు. ఇవికాక కాలనీలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, కాలనీ అధ్యక్షుడు మురళి, ప్రధానకార్యదర్శి రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షుడు నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశన్‌రాజు, ప్రేమ్‌కుమార్, అరుణ్‌గౌడ్, వెంకటరమణ, వినోద్, ఫయీమ్, గజ్జల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుమలగిరి, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణ సేవా వాహిని నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఆదివారం తిరుమలగిరిలోని శివాంజనేయ దేవస్థానం హాలులో జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు వ్యవస్థాపక అధ్యక్షులు శేశం రఘుకిరణాచార్యులు పాల్గొనడం జరిగింది. బ్రాహ్మణ సేవా వాహిని సంఘం ఏర్పాటు నుంచి ఎంతో కృషి చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు అనేక సహాయ సహకారాలు అందజేసిన తెలిదేవరపల్లి సీతారామశాస్త్రిని రాష్ట్ర పురోహిత, అర్చక రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక పత్రాన్ని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న తెలిదేవరపల్లి సీతారామశాస్త్రి



మరమ్మతులు చేయకుండా వదిలివేసిన రోడ్డు

సమస్య తీర్చారు... పూడ్చడం మరిచారు

రెజిమెంటల్‌బజార్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మోండా డివిజన్ సాంబమూర్తినగర్‌లో లోప్రెషర్ నీటి సమస్యపై బస్తీవాసులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో విసిగిపోయిన బస్తీవాసులు ఆంధ్రజ్యోతి ప్రతినిధికి తెలిపారు. ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త ప్రచురితం కావడంతో వాటర్‌వర్క్స్ శాఖలో ప్రెషర్ నీటి సమస్యను తీర్చారు. కాని మరమ్మతులలో భాగంగా పైపులైన్ కోసం రోడ్డు తవ్విన వాటర్‌వర్క్స్ శాఖ పూడ్చకుండా వదిలివేయడంతో బస్తీవాసులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు నెలలు అవుతున్నా తవ్విన రోడ్డును పూడ్చడంలో అధికారులు పట్టించుకోవడంలేదని బస్తీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని బస్తీవాసి ప్రభుకుమార్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. తవ్విన రోడ్డుకు మరమ్మతులు చేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

రైలు ప్రయాణికుడికి సెల్‌ఫోన్ అప్పగించిన ఆర్పీఎఫ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రైలు ఎక్కుతున్న ఓ ప్రయాణికుడు సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో బేగంపేట్ ఆర్పీఎఫ్ పోలీసులు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధిత ప్రయాణికుడికి అప్పగించారు. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతీక్ కుమార్ ఆదివారం షోలాపూర్ వెళ్లేందుకు బేగంపేట్ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. బీజాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కుతున్న క్రమంలో తన సెల్‌ఫోన్ కింద పడిపోవడంతో వెంటనే బాధితుడు ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అప్రమత్తమైన ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ రాధ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సెల్‌ఫోన్ కోసం గాలించగా, ఎట్టకేలకు కిందపడిపోయిన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని వెంటనే బాధితుడికి అప్పగించారు. ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు తమ వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని, మీ సామానులు మీ భద్రత అనే విషయం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



రైలు ప్రయాణికుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ రాధ

"పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి"

చిక్కడపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తేవాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధానకార్యదర్శి సాంబరాజు చక్రపాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం సాయంత్రం గోల్కొండ చౌరస్తాలోని మండలి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఉన్నటువంటి సుమారు 140కోట్ల వినియోగదారులను పెట్రోల్, డీజిల్ అధిక ధరలు ఆందోళనకు గుర్తుచేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో ఒకే పన్నువిధానం జీఎస్టీని అమలులోకి తెచ్చిన ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి పన్నులభారాన్ని తగ్గించుకునేందుకు ఎందుకు ప్రయత్నం చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. వినియోగదారుల మండలి దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ డా. పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తెస్తే వాటి ధరలు తగ్గుతాయని తద్వారా ప్రతి వస్తువు ధర తగ్గుతుందని అన్నారు. సమావేశంలో మండలి సభ్యులు పలువురు పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్ దండుమైసమ్మ బోనాల వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చేపూరి వెంకటేశ్వరరావు



చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు





బోనం ఎత్తుకున్న మహిళలు



అంగరంగ వైభవంగా బోనాల జాతర



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి



అంబర్‌నగర్‌లో జరిగిన జాతర వేడుకల్లో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్, అభిషేక్‌రెడ్డి తదితరులు



బోనాలను తీసుకువెళుతున్న అపోలో గ్రామర్ స్కూల్ విద్యార్థినులు, కరస్పాండెంట్ మంచాల రఘు



బోయినపల్లి బాపూజీనగర్ శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

- భక్తిసంద్రంలో మునిగిన కంటోన్మెంట్ పురవీధులు

సికింద్రాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జై బోలో మహాకాళి, మహాకాళి మాతాకీ జై, అయ్యా.... బైలెల్లినాదే..... అమ్మవారి పాటలతో ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పురవీధులు భక్తిసంద్రంలో ఓలలాడాయి. తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల జాతర కంటోన్మెంట్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. బోయినపల్లి, బొల్లారం, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో బోనాల పండుగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాలన్నీ తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు తలంటు స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి. నెత్తిన బోనాలతో ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి, తమకు అంతా శుభం చేకూర్చాలని మొక్కులు తీర్చుకున్నారు. మారేడుపల్లిలోని అంకాలమ్మ పోచమ్మ ఆలయానికి మోండ మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక బోనమెత్తుకుని వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సాద కేశవరెడ్డి, బానుక నర్మదమల్లికార్జున్, వి.జైప్రకాష్ బోనాల జాతరలో పాల్గొన్నారు.



సదర్ బజార్ మహాకాళి దేవాలయంలో పూజలు చేసిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్



సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీమైసమ్మ ఆలయం ముందు భక్తుల జన సంద్రోహం



శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న నిర్వాహకులు



ఆదివారం లాలాపేట్‌లోని పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి



జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి ఆదివారం తార్నాకలోని నల్లపోచమ్మ ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు



దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం లాలాపేట్‌లోని పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అడ్డగుట్టలోని తుల్జాభవాని ఆలయానికి బోనం ఎత్తుకుని ఊరేగింపుగా వస్తున్న మహిళలు, ఆలయ ట్రస్ట్ సభ్యులు



తుకారాంగేట్ ఇందిరాలక్ష్మీనగర్‌లోని మహాకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు భక్తులు పాల్గొన్నారు.



అడ్డగుట్ట శాస్త్రినగర్ బస్తీలో శ్రీ మహాకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు ప్రత్యేక పూజలు చేయించారు



మారేడుపల్లిలో అంకాలమ్మ అమ్మవారికి బోనం తీసుకువెళుతున్న మోండ మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక



కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్



మధురానగర్‌కాలనీలో బంగారుమైసమ్మ ఆలయానికి బోనం తీసుకువెళ్తున్న ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు

మూడు ఫామ్‌హౌస్‌లపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

- అనుమతుల్లేని లిక్కర్ వినియోగంపై కేసులు

హైదరాబాద్ సిటీ, జూలై 28(ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేకుండా మద్యం వినియోగిస్తున్న వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అనుమతులు లేకుండా మద్యం వినియోగంతోపాటు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను వినియోగిస్తు ఉండడంపై ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి నగర శివారుల్లోని రెండు ఫామ్‌హౌస్‌లపై దాడిచేసిన అధికారులు.. అనుమతుల్లేకుండా మద్యం వినియోగిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెంట్ పరిధిలో చేవేళ్ల ప్రాంతంలోని తొమ్మిది ఫామ్ హౌస్‌లను తనిఖీలు చేశారు. రెండు ఫామ్ హౌస్‌ల్లో అనుమతిలేకుండా మద్యం వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అత్తాపూర్‌లోని మెగా ఫామ్‌హౌస్, సురంగల్‌లోని ఎస్‌ఎంఆర్ ఫామ్‌హౌస్‌లో ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు. 48 బీర్లు, 14 ఫుల్ బాటిళ్లమద్యం పట్టుకున్నారు. పట్టుబడ్డ మద్యం తెలంగాణకు సంబంధించినది కాకపోవడంతో ఎన్‌డీపీఎల్ నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఎన్నిసార్లు హెచ్చరించినా వినకుండా ఫామ్ హౌస్‌ల్లో అనుమతిలేని మద్యం వినియోగిస్తున్నారని, ఇలాంటి కేసుల్లో ఫామ్ హౌస్ యజమానులతోపాటు, మద్యం వినియోగించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ఆ ఫామ్ హౌస్‌లను బ్లాక్‌లిస్టులో పెడుతామని అధికారులు హెచ్చరించారు.



ఫామ్‌హౌజ్‌ల్లో మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

మేడిపల్లిలో మరో కేసు...

మేడిపల్లి పరిధిలోని సావి సెరేంట్‌లీ అనే ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ దాడులు నిర్వహించినట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ తెలిపారు. ఈ కేసులో 2.25 లీటర్ల డిఫెన్స్ మద్యం, 3.85 లీటర్ల ఐఎంఎల్ (అనుమతి లేని) మద్యం, 6.68 లీటర్ల బీరును స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లాలో చేవేళ్ల పరిధిలో ఫామ్ హౌస్‌లు అధికంగా ఉన్నాయి. అనుమతిలేని మద్యాన్ని ముందుగా అనుమతించవద్దని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. ఈ ఫామ్‌హౌస్‌ల యాజమానులు నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అనుమతించకూడదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బర్కత్‌పుర, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కులగణన చేపట్టి, పూర్తి చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాలు, 22 బీసీ కుల ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 20శాతానికి కుదించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి న్యాయపరమైన అడ్డంకులు ఏమీ లేవన్నారు. కులగణన చేపట్టకుండా, రిజర్వేషన్ల శాతాన్ని పెంచకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీనిని తీవ్రంగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, సి. రాజేందర్, జిల్లపల్లి అంజి, బిల్లా దీపిక, పగిళ్ల సతీష్, మోది రాందేవ్, మట్టా జయంతిగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న డిఫెన్స్‌కాలనీ రెసిడెన్సీ సంఘం సభ్యులు

ఆటలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

నేరేడ్‌మెట్, జులై 28 (ఆంధ్రజ్యోతి): ఆటలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డిఫెన్స్‌కాలనీ రెసిడెన్సీ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్‌కాలనీలోని నార్త్ పార్కులో బోనాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలను ప్రొత్సహించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ టోర్నమెంట్‌లో రెసిడెన్సీ సంఘం సభ్యులు చిరంజీవి, మూర్తి, వరప్రసాద్, ఏకేరావు, సుదర్శన్‌రెడ్డి, సాయిశ్రీనివాస్, రామ్, సురేష్‌రెడ్డి, మోహన్ ఇతర సభ్యులు, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

ఏఎస్‌రావునగర్, జులై 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు ఈసీఐఎల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్, నాయకులు పి.సురేందర్ యాదవ్, భాస్కర్, సుదర్శన్ యాదవ్, జానకీరెడ్డి, ఎస్. ప్రసాద్, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఫోరం నాయకులు